తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8





# దేవుడికి 'బి-ఫామ్'.. గుడికి పార్టీ రంగు!

## ఇందుగులలో వింత పోకడ: భక్తిలోనూ 'హస్తం', 'ఎర్రజెండా' పంచాయితీ!

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా రాజకీయ చైతన్యానికి పెట్టింది పేరు. కానీ, మాడుగులపల్లి మండలం ఇందుగుల గ్రామంలో మాత్రం ఆ చైతన్యం కాస్తా వింత పోకడలకు దారితీస్తోంది. అక్కడ భక్తి కంటే 'పార్టీ భక్తి' ముదిరి పాకాన పడింది. గ్రామంలో ప్రజలను ఐక్యం చేయాల్సిన దైవచింతన, ఇప్పుడు పార్టీల వారీగా విడగొడుతుండటం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



**గంగమ్మ తల్లి సాక్షిగా.. రెండు వర్గాలు!**

గ్రామదేవత గంగమ్మ తల్లి అంటే ఊరందరికీ సమానమైన భక్తి ఉండాలి. కానీ, ఇందుగులలో రాజకీయాలు ఎంతలా జొరబడ్డాయంటే.. సాక్షాత్తు దేవతను కూడా పంచుకున్నారు.ఒక వైపు: సీపీఎం ఆధ్వర్యంలో ఒక గంగమ్మ గుడి నిర్మాణం జరగగా..మరో వైపు: దానికి పోటీగా కాంగ్రెస్ పార్టీ అండదండలతో మరో గంగమ్మ గుడిని లేపారు.దీంతో గ్రామంలో "ఎర్రజెండా గంగమ్మ", "హస్తం పార్టీ గంగమ్మ" అనే ముద్రలు పడిపోయాయి. భక్తిని కూడా ఓట్ల రాజకీయంతో ముడిపెట్టడం చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎటు పోతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

**శివాలయం వంతు.. మళ్ళీ అదే పంథా?**

గంగమ్మ గుడుల పంచాయితీతో గ్రామం ఇప్పటికే రెండుగా చీలిపోగా, ఇప్పుడు తాజాగా నిర్మించ తలపెట్టిన శివాలయం విషయంలోనూ అదే రకమైన రాజకీయ క్రీడ మొదలైనట్లు సమాచారం. పరమశివుడి ఆలయాన్ని కూడా పార్టీల వారీగా విడగొట్టి, తమ ఆధిపత్యాన్ని చాటుకోవాలని చూస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

"మా ఊళ్లో మేము కట్టిన గుడి మాది.. మీరు కట్టిన గుడి మీది అనే ధోరణి కనిపిస్తోంది. రేపు పొద్దున దేవుడు కూడా ఏదో ఒక పార్టీకి పరిమితం కావాల్సిన దుస్థితి ఏర్పడుతుంది" అని ఒక స్థానిక భక్తుడు ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రశ్నిస్తున్న మేధావులు: ఇది భక్తా? అహంకారమా?**

రాజకీయ నాయకుల ఈ వింత పోకడలపై సామాన్య ప్రజలు మండిపడుతున్నారు.

1.రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలి: గుడి ప్రాంగణంలోకి రాజకీయం రావడం ఏమిటి?

2.దేవుడికి పార్టీ కండువాలా?: ఒకే దేవుడికి రెండు గుడులు కట్టి ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం తగునా?

3.మార్పు రావాలి: నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి దేవుడిని వాడుకోవడం ఆపాలి.

**ముగింపు:**

'మచ్చ' పడకముందే మేల్కొంటారా? ఇందుగుల గ్రామంలో జరుగుతున్న ఈ "గుడుల రాజకీయం" చూస్తుంటే భక్తి కంటే స్వార్థమే ఎక్కువగా కనిపిస్తోంది. కొత్తగా నిర్మించే శివాలయాన్నైనా పార్టీలకతీతంగా, గ్రామస్తులందరినీ కలుపుకొని నిర్మించాల్సిన అవసరం ఉంది. లేకపోతే, ఇందుగుల చరిత్రలో ఈ 'పార్టీ గుడులు' ఒక మచ్చగా మిగిలిపోయే ప్రమాదం ఉంది.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు భూభారతి పోర్టల్ లో భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని గాంధీనగర్ అగ్రికల్చర్ ఏఈఓ స్వాతి అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ 13వ వార్డు గాంధీ నగర్ లో ఏఈఓ స్వాతితో పాటు కౌన్సిలర్ భూక్యా కౌసల్య, భూక్యా మహేష్ ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి రైతుకు 11 అంకెల నెంబరు వస్తుందని, ఆ నెంబర్ తోనే రైతులకు వచ్చే పథకాలన్నీ అందుతాయని అన్నారు. పీఎం కిసాన్ పథకం కూడా వర్తించాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు.పంట నష్టం, పంట భద్రత వంటి వాటికి అవసరమని అన్నారు. దీని కోసం ప్రతి రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ తీసుకొని రావాలని తెలిపారు.రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చి రాములు, కస్తూరాజు రమేష్, సతీష్, రషీద్, వార్డ్ ఆఫీసర్ నరేష్, సల్మాన్, అశోక్, గంగరాజు, రవి, భాస్కర్, జానయ్య, ప్రభు, ఉప్పి, ఉపేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## అనుముల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి

**హాలియా(జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామ 10, 11, 12 వార్డుల్లో మున్సిపాలిటీ తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. రాబోయే ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య మరింత తీవ్రం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి వెంటనే స్పందించిగురువారం వాగులో లోపల బోరు త్రవ్వించే పనులను ప్రారంభించారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు పిల్లి చంద్రకళ ఆంజ నేయులు, దీపావత్ ప్రసాద్ నాయక్, ఎడవల్లి మేరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి మున్సిపల్ చైర్మన్‌గా తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ బాధ్యతల స్వీకారం

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరు

**భువనగిరి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)** భువనగిరి మున్సిపల్ చైర్మన్‌గా తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ ఘనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమం రాజకీయంగా విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. అదే విధంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని చైర్మన్‌కు అభినందనలు తెలియజేశారు.పట్టణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తామని శ్రీవాణి రవికుమార్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పాలనపై పట్టు కోల్పోతున్న అధికారులు..?

### ○నాలుగో తరగతి సిబ్బంది మాట వినే పరిస్థితి లేదు ○పాలనను చక్కదిద్దే ప్రయత్నమూ లేదు

**ఖమ్మం, (జనంసాక్షి) :** జిల్లా గిరిజన అభివృద్ధి శాఖలో వింత పరిస్థితి నెలకొంది. నిత్య పర్యవేక్షణతో గిరిజన అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ పాలనపై పట్టు బిగించాల్సిన అధికార యంత్రాంగం ఆ దిశగా సఫలీకృతం కావడం లేదనేది తెలు స్తోంది. అందుకు ఆ శాఖలో ఇటీవల చోటు చేసుకున్న వివిధ రకాల పరిణా మాలు ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తు న్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే విద్యా ర్థుల సంక్షేమం, గిరిజన అభివృద్ధి దేవు డెరుగు జిల్లా అధికారులు ఆ శాఖ పరి పాలనపై పూర్తిస్థాయిలో పట్టు కోల్పోయే పరిస్థితి దాపురించే అవకాశాలు ఉన్నాయి.



**మాట లెక్కచేయని సిబ్బంది**

గిరిజన అభివృద్ధి శాఖ పరిధిలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహాల్లో నాలుగో తరగతి సిబ్బంది పని చేస్తున్నారు. వీరు ప్రతిరోజు వసతి నిర్వహణలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం, నాణ్యమైన భోజనం తయారు చేసి విద్యార్థులకు అందించడం, వసతిని పరిశుభ్రంగా ఉంచటం తదితర పనులు చేయాల్సి ఉంది. వసతి నిర్వహణలో వీరి పాత్ర చాలా కీలకమైనది. అయితే దీర్ఘకాలికంగా ఒకే చోట పని చేస్తున్న నాలుగో తరగతి సిబ్బంది అధికారుల మాటలు ఏ మాత్రం లెక్క చేయడం లేదనేది తెలుస్తోంది. ఇటీవల ఖమ్మం నగరంలో ఒక వసతి గృహంలో వచ్చిన సమస్య వల్ల ఇద్దరు వర్కర్లను ఇతర వసతిగృహాలకు మార్చినట్లు సమాచారం. అయితే వాటిలో మిగతా 2లో

# పాలనపై పట్టు కోల్పోతున్న అధికారులు..?

బాలుర పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో పనిచేసేందుకు మహిళా వర్కర్ ఇష్టపడక పోవడం తో సమస్య ఆ శాఖ ఉన్నతాధికారి, డిప్యూటీ డైరెక్టర్ వరకు చేరింది. అక్కడ కూడా సమస్యకు ఎలాంటి పరిష్కారం లభించలేదు. కేవలం మరో బాలికల వసతి గృహంలో పనిచేయమని మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో ఆ వర్కర్ ఫలానా వసతి గృహం అయితేనే పనిచేస్తా, లేకుంటే మరల డిడి దగ్గరకు వెళ్తా అని తేల్చి చెప్పినట్లు సమాచారం. దీంతో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ లో పనిచేస్తున్న శ్రీను, జిల్లా కార్యాలయంలో నాలుగో తరగతి ఉద్యోగుల సెక్షన్ చూస్తున్న జూనియర్ అసిస్టెంట్ నరసింహారావు, ఏటీడీఓ, మరో ఇద్దరు వార్డులు కలిసి వర్కర్ల సమస్యపై ఖమ్మంలో సమావేశం అయ్యారు. అయినప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు. కాగా వర్కర్ల సమస్యపై కో వ్యక్తి గురువారం జిల్లా కార్యా లయానికి వెళ్లి అక్కడ సిబ్బందితో వాగ్వివాదానికి దిగటం కొసమెరుపు. సిబ్బంది కొరతతో సతమతమవుతున్న ఆ శాఖ కొత్తగా వచ్చిన సమస్యతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఏటిడిఓ గాని, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి గాని ఈ సమస్యపై సీరియస్ గా దృష్టి సారించకపోవడం వల్లే మరింత జటిల మవుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల వర్కర్ల సమస్య తీవ్రస్థాయిలో ఉన్నట్లు ప్రచారం ఉంది. ఇక్కడ ఏ వర్కర్ ను ఒక హాస్టల్ నుండి మరో వసతి గృహానికి కదిపినా వారి తరఫున ఎవరో ఒకరు లాబీయింగ్ చేయడం పరిపాటిగా మారినట్లు సమాచారం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే జిల్లా అధికారి గాని, డివిజనల్ అధికారి గాని పాలనపై పట్టు కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. ఇక ఖమ్మంలోని ఒక బాలుర పోస్ట్ మెట్రిక్ వసతిగృహంలో ఖమ్మం ఏటీడీవో కార్యాలయం ఏర్పాటు చేశారు. గతంలో ఆ కార్యాలయంలో ఆ వసతి గృహ సంక్షేమ అధికారి కార్యాలయం, విద్యార్థులకు భోజనం అందించేందుకు అవసరమైన సరుకులు నిల్వ చేసుకునేందుకు స్టోర్ ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఈ కార్యాలయాన్ని ఖాళీ చేయించి ఏటీడీవో కార్యాలయాన్ని ఐ డి ఓ సి లో ఉన్న జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలోకి మారిస్తే ఆ వసతి గృహంలో సంక్షేమ అధికారికి ప్రత్యేక కార్యాలయం అందు బాటులోకి వచ్చే అవకాశం ఉంది. దీని ఫలితంగా వసతిలో పాలన సౌలభ్యం కలుగుతుంది. ఇకనైనా ఐటీడీఏ పిఓ ఖమ్మం జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ పాలన తీరుపై ప్రత్యేక దృష్టి సారిస్తేనే పాలన గాడిన పడే అవకాశం ఉంది.



## నైపుణ్యాలను పెంపొందించు కుంటేనే ఉజ్వల భవిష్యత్

**సూర్యాపేట (జనంసాక్షి):**
నేటి ఆధునిక కాలంలో విద్యలో రాణిస్తూ, నైపుణ్యాలను మెరుగుపరచుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కాకతీయ హైస్కూల్ ప్రిన్సిపాల్ గాలి రమేష్, చైర్మన్ గుండా హరినారాయణ అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల కాకతీయ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు వివిధ కంపెనీలు నైపుణ్యం ఉన్నవారికే ప్రాధాన్యత ఇస్తున్నాయని అన్నారు. సర్టిఫికెట్లకు ప్రాధాన్యత లేదని, సృజనాత్మకత, మేధాశక్తికి కంపెనీలు గుర్తింపునిస్తున్నాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ అవసరమైన నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. తమ పాఠశాల నుంచి 22వ బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ఈ సంవత్సరం పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జివి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహనీయుల స్థూపాల అభివృద్ధికి

## నిధులు మంజూరు చేయాలి

### అంబేద్కర్ సర్కిల్ ఏర్పాటుపై ఎమ్మెల్యేకు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ వినతి



**భువనగిరి, ఫిబ్రవరి 26 (జనం సాక్షి):** భువనగిరి మున్సిపల్ పట్టణంలోని మహనీయుల స్థూపాల సుందరీకరణ, అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత ? జహంగీర్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిను కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ చైర్మన్ బాధ్యత స్వీకరణ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. పట్టణంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న బాబు జగజ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో మహనీయుల స్థూపాల వద్ద స్థలాలను సుందరీకరించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అదేవిధంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద విగ్రహాన్ని రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసి "అంబేద్కర్ సర్కిల్"గా అభివృద్ధి చేయాలని, రహదారి విస్తరణతో పాటు శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. భారీ ఉత్సవాల దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ వినతిపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ తెలిపారు.



## కాలేజీ బస్సు ఆటో ఢీ

### పలువురికి తీవ్ర గాయాలు

**కోదాడ, ఫిబ్రవరి 26( జనం సాక్షి):**
కోదాడ మండలం గణపవరం స్టేజి వద్ద అనురాగ్ ఇంజనీరింగ్ బస్సు ఆటో ఢీ కొట్టిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా తొగర్రాయి గ్రామము నుండి మల్లారెడ్డి గూడెం వైపు మిరపకాయలు తీయడానికి వెళు తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు స్థానికుల సహాయంతో గాయపడిన వారిని మెరుగైన చికిత్స కోసం కోదాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

**హాలియా ఫిబ్రవరి 26 జనంసాక్షి**
హాలియా పట్టణం,కర్నె శివ కృష్ణ –హారిక (శివసాయి కిరాణం) గార్ల కుమారుడు ఖత్విక్ మొదటి జన్మదిన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కర్ణ నర్సి రెడ్డి,మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్లొండ సుధాకర్,సురభి రాంబాబు, వార్డ్ మెంబర్ సతీష్, శ్రవణ్, వంశీ తదితరులు పాల్గొన్నారు..



### వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి

### ఎస్సై రవీందర్



**నేరేడుచర్ల (జనంసాక్షి)** వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని ఎస్ఐ రవీందర్ అన్నారు. అరైవ్‌బిఅలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా నేరేడుచర్ల మండల పరిధి హుజూర్నగర్ – మిర్యాలగూడ రహదారిపై వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనదారులకు స్థానిక ప్రజలకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తలు పాటించడం వల్లనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని. తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదు మద్యం సేవించి వాహనాలు నడపకూడదు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రతి వాహనానికి అన్ని రకాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు హామీలు అమలు చేయాలి

- ఇళ్ల స్థలం, పెన్షన్, హెల్త్ కార్డులపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలి
- తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్



**భువనగిరి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు తక్షణ న్యాయం చేయాలని "తెలంగాణ ఉద్యమకారుల సంఘం" రాష్ట్ర అధ్యక్షులు పూస శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం ద్వారా ఉద్యమ స్ఫూర్తిని గౌరవించాలని కోరారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్.వి. హోటల్‌లో నిర్వహించిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్షలు, రైలురోకోలు, జైలు జీవితం అనుభవించిన ఉద్యమకారుల త్యాగాలను ప్రభుత్వం గుర్తించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా 250 చదరపు గజాల ఇళ్ల స్థలం, నెలకు రూ. 3,000 పెన్షన్, హెల్త్ కార్డులు అందజేస్తామని అప్పట్లో హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ అంశంపై తెలంగాణ హైకోర్టు కూడా ప్రభుత్వానికి సూచనలు చేసిన నేపథ్యంలో, వెంటనే అత్యవసర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవ తీర్మానం ద్వారా ఉద్యమకారుల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమం విషయంలో ఆలస్యం చేయకుండా ప్రభుత్వం స్పష్టమైన విధాన ప్రకటన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెరుగు మధు, ముప్కె జయపాల రెడ్డి, డి.ఎస్. మాణిక్యమ్మ, పంజాల శ్రీనివాస్ గౌడ్, కొడిమాల కృష్ణ, సుర్వి శ్రీనివాస్ గౌడ్, గొర్ల లక్ష్మణ్, ఊదరి బాలమల్లేష్ యాదవ్, బండిరాజుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# మేవా కమిటీ వారి ఆర్థిక సాయం..



**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ (మేవా) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని నిరు పేదలకు ఆర్థిక సాయం అందజేశారు. సారపాక గ్రామానికి చెందిన ప్రముఖ పాత్రికేయులు వెంకట్ రెడ్డి మంచానికే పరిమితమయ్యారు. అయితే ఆయన జర్నలిస్టు వృత్తిలో తనదైన శైలిలో వార్తా కథనాలు రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వెంకట రెడ్డి రోడ్డు ప్రమాదం కారణంగా మంచానికే పరిమితమయ్యారు. దివ్యాంగుడైన ఆయనకు రోడ్డు ప్రమాదం రూపంలో కాలం కాటేయడంతో ఏ పని చేసుకోలేని పరిస్థితి నెలకొన్నది. దీనికి తోడు ప్రతి నెల ఫిజియోథెరపీకి వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయని తెలుసుకున్న మేవా కమిటీ సభ్యులు తమ శక్తి మేరకు 6000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మేవా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గతంలో కూడా వీరి ఆర్థిక పరిస్థితి గురించి వివిధ వార్తాపత్రికల్లో వార్తలు చదివి ఉన్నామని వెంకట్ రెడ్డి వైద్యానికి ఇప్పటికీ లక్షల రూపాయల ఖర్చు చేశారని తెలిసి ఈ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మా మేవా కమిటీ తరపున చిన్న సహాయం చేశామని అయితే?? వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేవా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముస్తఫా, షేక్ జహీర్ పాష, కార్యవర్గ సభ్యులు అక్బర్, సోహెల్ పాషా, హఫీజ్, సైదుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు మహోత్సవం

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

**భద్రాచలం ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**



భద్రాచలం సెయింట్ పాల్స్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు అతిరధుల సమక్షంలో ఆత్మీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వి సతీష్, పాఠశాల డైరెక్టర్ మరియు రాధా హాస్పటల్ (సంతాన సాఫల్యా నిపుణురాలు) గైనకాలజిస్ట్ డాక్టర్ అలీనా శాంతి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎస్ ఐ వి సతీష్ మాట్లాడుతూ మంచి దూరదృష్టి కలిగిన మార్గదర్శకుల పర్యవేక్షణలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ.. భవిష్యత్తు లక్ష్యాలను చేరుకునే మార్గానికి చక్కటి పునాది విద్యను అందిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అబ్రహం, ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కే రాధా మంజరి లు కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈనాటి ప్రతి విద్యార్థి లక్ష్యసాధనకై నిరంతరం కృషి చేయాలని సందేశాన్నిచ్చారు. అనంతరం డాక్టర్ కె. అలీనా శాంతి మాట్లాడుతూ పాఠశాల అందిస్తున్న విద్యను ప్రతి విద్యార్థి తన ప్రతిభ పాటవాలతో విద్యనభ్యసించి వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రతిష్ట తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కే అబ్రహం, డాక్టర్ కే రాధా మంజరి లు వీడ్కోలు మహోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల నుండి వీడ్కోలు తీసుకున్న ఎందరో పూర్వ విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించి ప్రపంచ వ్యాప్తంగా విభిన్న రంగాల్లో సేవ చేస్తున్నారని, విషయాన్ని మీరు ఆదర్శంగా తీసుకొని ఒక స్పష్టమైన అవగాహన వ్యక్తిత్వం క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం ఈనాటి వరకు పాఠశాల అందించిన జ్ఞాపకాలను 9వ తరగతి, పదవ తరగతుల విద్యార్థుల సంయుక్తంగా గుర్తుచేసుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించి అతిరధుల ఉపాధ్యాయుల అభినందనలు అందుకున్నారు.

## 14వ వార్డులో డ్రైనేజీ మురుగునీరు చెత్త తొలగింపు

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**



మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డులో మున్సిపాలిటీ వారి సహాయంతో డ్రైనేజీ మురుగు నీటిని, చెత్తను తొలగించినట్లు 14 వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబూరావు అన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్న వెంటనే తెలియజేయాలని వార్డు ప్రజలను కోరారు. వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలపుడి మమత, కళ్యాణ్, అలవాల ఉపేందర్, రేపాకుల రామకృష్ణ, రాతికింది వీరబాబు, రాధా, రవళి, మాధవి, దుంపల రమేష్, చింతమల్ల సంతోషం, ప్రసాద్, లింగం రవి, వనపట్ల మారతమ్మ, బాలస్వామి, కొండలు, ప్రశాంత్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం - గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభం

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీలో 12వ వార్డ్‌లో అభివృద్ధికి మరో ముఖ్యమైన అడుగు పడింది. పలు గ్రావెల్ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బొర్రా సుభద్ర లాంఛనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులు చేపట్టినట్లు ఆమె తెలిపారు. గ్రామాభివృద్ధి పట్ల సర్పంచ్ బొర్రా సుభద్ర కృషిని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొక్కుల రవి, మాజీ ఉప సర్పంచ్ కైపు లక్ష్మీ నారాయణ రెడ్డి, వార్డ్ సభ్యులు యారం నాగిరెడ్డి, రోండ పుల్లా రెడ్డి, మూల నాగిరెడ్డి, కైపు రామచంద్ర రెడ్డి, చేతుల చిన్న వీరాజు, బొర్రా శివయ్య, ఆవుల వెంకట రెడ్డి, కృష్ణ రెడ్డి, నగులూరి వీరారెడ్డి, సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అనాథ శవాన్ని దాన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ చైర్మన్

### అన్నం శ్రీనివాసరావుని అభినందించిన ప్రజలు

**కామేపల్లి ఫిబ్రవరి 26 (జనంసాక్షి):-**

ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజక వర్గం కామేపల్లి పోలీస్ పరిధిలో ఇటీవల 22వ తారీకు రాత్రిపూట మర్రిగూడెం గ్రామ పరిసర ప్రాంతాల్లో గుర్తు తెలియని వయస్సు సుమారు 45 సంవత్సరాల పైబడి ఉంటుంది. గుర్తుతెలియని వాహన ప్రమాదంలో మృతిచెందగా ప్రజలు డయల్ 100 కాల్ చేయగా వెంటనే స్పందించిన కామేపల్లి పోలీసులు సిబ్బందులు ఎస్సై పి శ్రీకాంత్ ఆదేశాలతో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చరీకి తరలించి భద్రపరిచినారు ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున గుర్తుతెలియని అనాథ శవంగా భావించిన కామేపల్లి పోలీసులు సిబ్బందులు అలాగే ఎస్సై పి శ్రీకాంత్ మృతదేహానికి అంత్యక్రియలు నిమిత్తం ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి లిఖితపూర్వకంగా పత్రాన్ని అందజేసి ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం పౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంలో చుట్టి పూలదండలతో గౌరవించి మృతదేహాన్ని నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు వైద్యశాల సిబ్బంది కామేపల్లి హెడ్ కానిస్టేబుల్ ఐఓ జి హరి, స్టేషన్ రైటర్ ఉపేందర్, ఎం సి కానిస్టేబుల్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రుగొండ మండలంలో ఎమ్మెల్యే జారే సుడిగాలి పర్యటన

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**చంద్రుగొండ, ఫిబ్రవరి 25(జనంసాక్షి):**

చంద్రుగొండ మండలంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జార్ ఆదినారాయణ సుడిగాల పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు గావించారు. మండల పరిధిలోని బెండలపాడు గుర్రం గూడెం వెంకటాయ తండా పోకల గూడెం గానుగపాడు రావికంపాడు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం ఎస్ హె చ్ భవనాల ప్రారంభం ప్రభుత్వ భవనాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మద్దుకూరు దామరచర్ల చంద్రగుండ తిప్పనపల్లి తుంగారం రేపల్లెవాడ గ్రామాల్లో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించారు. కళ్యాణి లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజా సమస్యల అని తెలుసుకుంటూ వాటిని పరిష్కరించటానికి తన వంతుగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమాలు చంద్రుగొండ మండల కాంగ్రెస్ నాయకులు అంకిరె?డ్డ కృష్ణారెడ్డి బొజ్యా నాయక్ ఫజా?ల్ భక్ష్ బొర్రా సురేష్ బోయిన భోగి కోటేశ్వరావు, సుధాకర్ ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు తహసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో అశోక్ పాల్గొన్నారు.

# బాల స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**కామేపల్లి, ఫిబ్రవరి 26 (జనం సాక్షి):**



చిన్ననాటి స్నేహితుడు పదవ తరగతి క్లాస్ మెంట్ ధారావత్ భద్రు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది గురువారం దశదినకర్మకు వెళ్లి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని బోడ మంగ్యాజి నాయక్ మాట్లాడుతూ గార్ల మండలంలోని కొత్త తండ గ్రామానికి చెందిన ధారావతు భద్రు 20 సంవత్సరాల క్రితం సర్పంచిగా ఉంటూ ప్రజలకు సేవ చేస్తుండగా ప్రజా సమస్యలపై కొత్తగూడెం వెళుతూ ప్రమాదషత్తు యాక్సిడెంట్ అయి మతిస్థి కోల్పోయారు అనారోగ్యంతో బాధపడుతూ వీటి వల్ల మృతి చెందారు మృతుని కుటుంబానికి భార్య ఇద్దరు మగ పిల్లలు ఉండి ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడం బాల్య స్నేహితులు అందరూ కలిసి వారి కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారు స్నేహితులందరూ కలిసి తమకు తోచినంత ఆర్థిక సహాయముగా సేకరించి 14 వేల రూపాయలు మృతుని కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో సామ్య మాజీ సర్పంచ్ నరసింహ నాయక్ బోడ మంగ్యాజి నాయక్. శ్రీనివాస్. భావసింగ్. రమేష్. లస్కర్. తదితరులు పాల్గొన్నారు

# కన్ను రెప్పపాటులో తప్పిన పెను ప్రమాదం

## అపర సాహస వీరుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి

**కామేపల్లి ఫిబ్రవరి 25 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని కామేపల్లి మండల పరిధిలోని నెమలిపురి గ్రామపంచాయతీలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదం పెద్ద విషాదానికి దారి తీసే పరిస్థితి ఏర్పడింది. వంట గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇల్లంతా వ్యాపించాయి.లోపల ఉన్న కుటుంబ సభ్యులు ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు.ఈ సమాచారం తెలుసుకొని అందుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథ్ రెడ్డి,గ్రామ నాయకులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం అందించి అగ్నిమాపక సిబ్బందిని రప్పించారు.మంటల తీవ్రత మధ్య స్వయంగా రంగంలోకి దిగి నియంత్రించే ప్రయత్నం చేశారు. ఇంట్లో దాచిన ఐదు లక్షల రూపాయల నగదు మంటల్లో కాలిపోకుండా ప్రాణాలకు తెగించి బయటకు



తీయించి బాధితులకు అందజేశారు.పక్క ఇళ్లకు మంటలు వ్యాపించకుండా అప్రమత్తం చేసి పెను నష్టాన్ని తప్పించారు. సమయస్ఫూర్తితో స్పందించిన నాయకులను గ్రామస్తులు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. తదితర చుట్టుపక్కల గ్రామ ప్రజలు భారీ ఎత్తున తండోపతండాలుగా కదిలి వచ్చి ఆ గ్రామానికి చేరుకున్నారు ఆలోపే ఎటువంటి నష్టం కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకున్నారు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి వారు సాహస వీరుడు అపర భగీరధుడిలా సాహసం చేశారు గ్రామ ప్రజలు నాయకులు అభిమానులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు



# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇంటర్ పరీక్షలకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో ఉదయం అరగంట ముందుగానే మండల కేంద్రంలోని జూనియర్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకున్నారు. విద్యార్థులను తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. మొత్తం 239 మంది పరీక్ష రాయాల్సి ఉండగా ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు 236 మంది పరీక్ష రాయగా ముగ్గురు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ చిన్నా తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని ఎస్సై మేడా ప్రసాద్ సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

# విద్యుత్ ఘాతంతో మహిళ మృతి

**దమ్మపేట ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన మారగాని విజయ వయసు 69 సంవత్సరాలు. ఇంటి దగ్గర గల చింత చెట్టు కాయలను ఒక ఇనుప పైపు సాయంతో కోస్తుండగా ప్రమాదవశాత్తు ఇనుప పైపు పక్కనే ఉన్న కరెంటు లైన్ పై పడింది.తక్షణమే ఆమెకు కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయింది.స్థానికులు సహాయంతో హుటాహుటిన ఆమెను చికిత్స నిమిత్తం అశ్వరావుపేట ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు మారగాని సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# క్షయ వ్యాధి నిర్మూలన సామాజిక బాధ్యత

**మధిర, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** వైద్య మరియు ఆరోగ్య శాఖ,జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ వి సుబ్బారావు ఆదేశాల మేరకు మధిర మండలం, ఖమ్మంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ అంజన్ బాబు





ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు డిజిటల్ ఎక్రే ద్వారా నిర్ధారించడం జరిగింది.ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు అయినా వారానికి మించిన దగ్గు , ఆకలి మందగించడం బరువు తగ్గడం సాయంత్రం జ్వరం రావడం చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉన్న వారు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు తెమడ పరీక్ష , లేదా ఎక్రే పరీక్షలు చేయించుకోవాలని, క్షయ అంటువ్యాధి కనుక ఇతరులకు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకొని మందులు క్రమం తప్పకుండా వాడినట్లయితే క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండి క్షయ వ్యాధి రహిత ఖమ్మంపాడుగా కృషిచేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పృధ్వి రాజ్ నాయక్, సీనియర్ చికిత్స పర్యవేక్షకులు సందీప్, శివ, ఉపేందర్, ఉప సర్పంచ్ ఉషారాణి గ్రామ కార్యదర్శి అర్చన, టీబి నోడల్ పర్సన్ కొండయ్య,హెచ్.వి సుబ్బలక్ష్మి, సిహెచ్ఓ వడ్లమూడి వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు మువ్వ వెంకయ్య బాబు, ఆశా కార్యకర్తలు నాగూర్ బి, విజయ, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఐకెపి అంగన్వాడి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి

## వైరా ఏసీపీ సారంగపాణి


**బోనకల్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో బోనకల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో “అరైవ్ అలైవ్ క్యాంపెయిన్?2026” (ఫేజ్?2) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



హాజరైన వైరా ఏసీపి వాహనదారులకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా జరిగే ప్రమాదాలు, కుటుంబాలపై పడే ప్రభావం, చట్టపరమైన చర్యలు, ప్రాణనష్టం వంటి అంశాలను నొక్కి చెప్పారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల క్షణిక నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారితీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు ప్రయాణికులు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ వాడకం, సిగ్నల్ జంపింగ్, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్ నివారించాలన్నారు. ఎల్లప్పుడూ ఎడమ వైపున ఉంటూ, జీబ్రా క్రాసింగ్ ఉపయోగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మధు , ఎస్సై వెంకన్న పాల్గొన్నారు..

# శివాలయ ధ్వజస్తంభ పునఃప్రతిష్టా హోమ పూజా క్రతువులు..

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో బ్రహ్మసూత్రం కలిగిన పురాతన శివాలయం శ్రీశ్రీశ్రీ గంగాపార్వతీ సమేత అగస్త్యేశ్వరస్వామి ఆలయం లో నూతన



ధ్వజస్తంభ, జంట నాగేంద్ర, లక్ష్మీగణపతి, బాలత్రిపుర సుందరీ దేవతా విగ్రహాల ప్రతిష్టా హోమ పూజా క్రతువులు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ప్రతిష్ట పూజల్లో భాగంగా ఆలయ నిర్వాహకులు యాగశాలను ఏర్పాటు చేసి ప్రత్యేక హోమాలు, గోపూజ తదితర పూజా కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. 26న హోమాలు, విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. 27న ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో పాటు 11.34 గంటలకు ధ్వజస్తంభ, జంటనాగేంద్రస్వామి, లక్ష్మీగణపతి, బాలత్రిపుర సుందరి దేవతల యంత్ర ప్రతిష్టా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మూడు రోజుల పాటు నిర్వాహకులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతిష్టలో భాగంగా 27న భక్తులకు మహాన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరుగ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి..

- **సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నర్సారెడ్డి డిమాండ్**

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 25 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామని అధికారంలోకి వచ్చాక ఆ హామీలను మరిచిందని తక్షణమే ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని సారపాక సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఇచ్చే రూ.2500 ఎటు పోయాయని, ఉపాధి కార్మికులకు ఇస్తానన్న రూ.12వేలు హామీ ఏమైందని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి అర్హులకు ఇవ్వడంలేదని, ఆటోకార్మికులకు ఇచ్చే రూ.15వేలు ఏమయ్యాయని మండిపడ్డారు. ఖమ్మం ప్రాంతంలో ఇళ్లు కట్టుకుని 15 ఏళ్లుగా నివాసముంటున్న నిరుపేద కుటుంబాలపై ముందస్తు నోటీసులు లేకుండానే కూల్చివేసే చర్యలకు పాల్పడిందని, ఖాకీలచే ప్రభుత్వం ఈ దౌర్జన్యం చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే ప్రజలకు ఎన్నికల హామీలుగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలుచేయాలని లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, పాపినేని సరోజిని, పాండవుల రామనాథం, ఎస్కే. అబిదా తదితరులు పాల్గొన్నారు.





## మధ్యాహ్న భోజనాన్ని శుభ్రంగా రుచిగా వండాలి

### గ్రామ సర్పంచ్, తప్పట్ల ఎల్లయ్య

**తుంగతుర్తి ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

మధ్యాహ్న భోజన తయారీలో నిర్వాహకులు శుభ్రంగా రుచికరంగా వండి విద్యార్థులకు వడ్డించాలని గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య అన్నారు, బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు విధానాలను అడిగి తెలుసుకున్నారు.పిల్లలతో మమేకమై వారి చదువు, ఆరోగ్యం గురించి ఆరా తీశారు. పోషకాహారం సక్రమంగా అందించాలని, శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థుల సంక్షేమమే తమ లక్ష్యమని సర్పంచ్ తెలిపారు. అంగన్వాడి పిల్లలు పాఠశాలకు వచ్చే విధంగా సిబ్బందికి చేయాలన్నారు,గ్రామంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



**సూర్యాపేట(జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షిరిడీ సాయినాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయిబాబా దేవాలయ అధ్యక్షులు కర్నాటి రవి కుమార్, సెక్రటరీ మన్నెం సదాశివరెడ్డి, కోశాధికారి పోతుగంటి మల్లికార్జున్, తల్లాడ వెంకటేశ్వర్లు, శ్రీరాం కృష్ణారావు, వెంపటి ప్రభాకర్, మిరియాల సుధాకర్, గుండా సతీష్, బెలిదే శ్రీనివాస్, బొమ్మిడి శ్రీనివాస్, బొల్లెద్దు దశరథ, నరేష్ పిళ్లై, జగదీష్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఆశయ సాధనకు కట్టుబడాలి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి (జనంసాక్షి):**



పట్టణంలోని రవి భద్ర రెడ్డి గార్డెన్‌లో సంత్ సేవాలాల్ 287వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు, బంజారా సమాజ ప్రతినిధులు, ప్రజాప్రతి నిధులు పెద్ద సంఖ్యలో హాజరై మహనీయుడికి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రసంగించారు. సంత్ సేవాలాల్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన సేవా మార్గంలో నడవడం ద్వారానే సామాజిక సమగ్రత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యువత సేవాలాల్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎంఆర్ఓ నాగిరెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బానోత్ నర్సింహా నాయక్, రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### కేతావత్ రూప్లా నాయక్ నాయక ,16వ వార్డ్ కౌన్సిలర్, దేవరకొండ

**దేవరకొండ ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వీధుల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని దేవరకొండ 16వ వార్డ్ కౌన్సిలర్, కేతావత్ రూప్లా నాయక్ నాయక్ తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తో కలిసి ఏరియా ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న మురికి కాలువలను సిబ్బంది చే ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి, శుభ్రం చేయించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. తమ వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో సామాజిక పరిశుభ్రత కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిస రాలు, చుట్టు ప్రక్కల ప్రాంతాల శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, సూపర్వైజర్, తదితరులు పాల్గొన్నారు.





## రామావత్ భీమా నాయక్ 9వ వర్ధంతి ఘన నివాళులు

**దేవరకొండ, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

బంజార సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారిలో రామావత్ భీమా నాయక్ చైతన్యం నింపారని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ తెలిపారు. అఖిల భారత బంజార సేవా సంఘం మాజీ అధ్యక్షులు, బంజార సమాజం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు రామావత్ భీమా నాయక్ 9వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం బంజార భవనంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భీమా నాయక్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ మంత్రి జానారెడ్డి శిష్యుడిగా పేరుగాంచి, సర్పంచ్ గా సింగిల్ విండో చైర్మన్ గా డిసిసిబి డైరెక్టర్గా, అఖిల భారత బంజార సేవా సంఘం అధ్యక్షులుగా భీమా నాయక్ చేసిన సేవలను స్మరించుకున్నారు. . బంజారుల హక్కుల సాధన కోసం ఆయన జీవితాంతం చేసిన కృషి అజరామరణమని, సమాజ అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బంజారా భవన నిర్మాణం కొరకు కీలక పాత్ర పోషించాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, బంజారా సంఘం నాయకులు లక్ష్మణ్ నాయక్, బిక్కు నాయక్,పాపా నాయక్,రాము చౌహాన్, పాండు నాయక్,ధరమ్ సింగ్, గోపాల్ సింగ్,యువజన కాంగ్రెస్ నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొని భీమా నాయక్ ఘనంగా నివాళులర్పించారు.





## సీనియర్ సిటిజన్స్ మండల కార్యవర్గం ఎన్నిక

**తుంగతుర్తి, ఫిబ్రవరి 26, (జనంసాక్షి)**

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మండల కమిటీని మండల కేంద్రంలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల భవనంలో గురువారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆకారపు ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా చిత్తలూరి కరుణాకర్, గౌరవ అధ్యక్షుడిగా పాలవరపు సంతోష్, ఉపాధ్యక్షులుగా గునిగంటి సోమయ్య, యనగందుల సంజీవ, సహాయ కార్యదర్శులుగా తునికి సాయిలు, నాగేశ్వరరావు, కోశాధికారిగా తల్లాడ కేదారి, కార్యవర్గ సభ్యులుగా పాలకుర్తి ఎల్లయ్య, గుద్దేటి దాసు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుడుగుంట్ల విద్యాసాగర్, శంకరయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, గుంటకండ్ల ముకుందారెడ్డి, సురేందర్ రెడ్డి, లింగారావు పాల్గొన్నారు.





## కర్ల లలితమ్మకు ప్రభుత్వ ఉద్యోగం

**కోదాడ, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**

కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి కేసు నేపథ్యంలో అతని తల్లి లలితమ్మకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం జరిగింది. గురువారం నియామక పత్రాన్ని ఆర్డీవో సూర్యనారాయణ తన కార్యాలయంలో అందజేశారు. రాజేష్ కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం ప్రకటించిన హామీలలో ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేసింది.

## అనుముల గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### ○ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి



**హాలియా ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామ 10, 11, 12 వార్డుల్లో మున్సిపాలిటీ తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య మరింత తీవ్రం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి వెంటనే స్పందించిగురువారం వాగులో లోపల బోరు త్రవ్వించే పనులను ప్రారంభించారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్లు పిల్లి చంద్రకళ ఆంజనేయులు, దీపావత్ ప్రసాద్ నాయక్, ఎడవల్లి మేరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**

పట్టణంలోని 13వ వార్డులో వేముల వాసుదేవ్ నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇంటిని, 6వ వార్డులో ఏదనోజు పద్మజ ప్రభాకర్ చారి నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేదలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి అర్హుడికి గృహ వసతి అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు సురేపల్లి రాధికా రమేష్, రావుల జంగయ్య, నాయకులు సూరపల్లి రమేష్, గంజి గణేష్, తాటి నరసింహ, కొండ శివ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

## ○ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
## ○సంత్ సేవాలాల్ ఆదర్శప్రాయుడు : జారే







**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** అన్నపురెడ్డిపల్లి పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గురువారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి, భోగ్ బండార్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జారేఆదినారాయణ హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారా మహోత్సవంలో బంజారాలు భారీగా పాల్గొన్నారు. ఈ వేడుకల సందర్భంగా బంజారా సోదర సోదరీమణులతో కలిసి ఎమ్మెల్యే సంప్రదాయ నృత్యాల్లో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ... సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శి అని అన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయమని, సమాజంలో ఐక్యతా భావం, నైతిక విలువల పెంపుకు ఆయన చూపిన మార్గం శాశ్వతమని అన్నారు. బంజారా సోదరులు సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు, తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి మౌలిక సదుపాయాల కల్పన, విద్యా-ఉపాధి అవకాశాల విస్తరణ కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు బంజారా మహోత్సవాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, సమాజం అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు బంజారా ప్రముఖులు మాట్లాడుతూ.. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజ ఐక్యతతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. బంజారా యువత విద్య, ఉపాధి రంగాల్లో ముందంజ వేయాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లంబాడీల్లో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్. ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ ,దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేసి మూఢనమ్మకాలు, హింస, మద్యపానం మొదలైన వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగేలా బంజారాలకు హితోపదేశం చేస్తూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికఎమ్మెల్యే జారే ఆదినారాయణ,అన్నపురెడ్డిపల్లి డిప్యూటీ తహసీల్దార్ జగధీశ్వరి,దమ్మపేట తహసీల్దార్ కొప్పుల రాంనరేశ్ , అర్.ఐ వేంకటేశ్వరరావు ,జీపీఓ రెడ్డిమాళ్ళ శ్రీను, ఎంపీడీఓ మహాలక్ష్మి,ఎస్.ఐ విజయ్ సింహారెడ్డి ,సర్పంచ్ లకావత్ లక్ష్మి,ఉప సర్పంచ్ మారగాని అశోక్ శివాలయ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ,మల్లెల నర్సింహారావు ,అటెండర్ పగిల్లపల్లి ఉపేందర్,బంజారాల నాయకులు,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు..

# ఆరోగ్య పథకం బీమా సౌకర్యం కల్పించడం పట్ల హర్షం

## ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సూర్యాపేట టీజీ జేఏసీ నాయకులు



**సూర్యాపేట (జనంసాక్షి):** ఇటీవల జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య పథకం, ఉద్యోగులకు కోటి రూపాయల బీమా సౌకర్యం, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల జీతాలను 010 పద్దు ద్వారా చెల్లిస్తూ ప్రత్యేక డైరెక్టరేట్ ను మంజూరు చేయడం లాంటి ఉద్యోగ అనుకూల విధానాలను ప్రవేశ పెట్టినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపు తున్నట్లు సూర్యాపేట టీజీ జేఏసీ నాయకులు, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్, టిజీఓ ప్రధాన కార్యదర్శి భూపాల్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులకు ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం కోసం తీసుకున్న నిర్ణయం వలన దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్న వారికి మేలు జరుగుతుందన్నారు. సరైన వైద్య సేవలు అందక భారంగా మారిన వైద్య ఖర్చులను తొలగిస్తూ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగు లుగా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా రాబోయే రోజుల్లో 51శాతం ఫిట్మెంట్ తో 2023 జులై 1 నుండి అమలు అయ్యేలా పిఆర్సి, పెండింగ్ డిఏల మంజూరు, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లుల బకాయిలు జమ లాంటి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పిఆర్టియు అధ్యక్షులు టీ.జితేందర్ రెడ్డి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు, టిపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, పాండు నాయక్ చైర్మన్ లక్కపాక ప్రవీణ్,టిఎస్ సిపిఎస్ అధ్యక్షులు ఎన్.ఆకాశ వర్మ, జేఏసీ కార్యదర్శి డాక్టర్ గోపి, టిజిఓ రాష్ట్ర నాయకులు నందిపాటి రవి, టీఎన్జీవో నాయకులు ఎం.సైదులు, టీజీవో నాయకులు నిమ్మల శ్రీనివాస్, టిపిటియు ప్రెసిడెంట్ బి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల పథక గ్యాస్ సిలిండర్ల పంపిణీ



**నూతనకల్ ఫిబ్రవరి 26( జనం సాక్షి)** మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు గురువారం13మంది ఎస్సీ,ఎస్టీ, ఉజ్వల పథక లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లను ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నవీలా ఉపేందర్, మహేష్,సురేష్, వినియోగదారులు అశోక్ యాదవ్, బోల్క సైదులు , పొట్టపెంజర శ్రీకాంత్, నకిరెకంటి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

# ఐటీసీలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల కార్మికులు నిరసన





**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక లోని ఐటీసీ కర్మాగారంలో గురువారం ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో 13వ వేతన ఒప్పందం పెండింగ్ సమస్యలపై నిరసిస్తూ కార్మికులు భారీ సంఖ్యలో ధర్నాకు దిగారు. ఐటీసీ పిఎస్పీడీపీ కర్మాగారంలో 14వ వేతన ఒప్పందంలో 22000 వేల రూపాయలు ప్యాకేజీతో పాటు వేతనంతో కూడిన వందశాతం మెడికల్, 12 లక్షల రిటర్మెంట్ బెనిఫిట్ సాధించాలని, 12 ఒప్పందంలో రాసిన విధంగా బదిలీ కార్మికులకు సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ విధానం చేపట్టాలని, 13వ వేతన ఒప్పందం పెండింగ్ సమస్యలపై నిరసిస్తూ కార్మికులు భారీ సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టి యుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ 14వ వేతన ఒప్పందం చర్చలు ప్రారంభించి నాలుగు నెలలు ముగుస్తున్నప్పటికీ ఇప్పటివరకు చర్చల సారాంశం తెలియచేయకపోవటం శోచనీయమని, కార్యవర్గాన్ని అడిగినప్పటికీ మాక్కూడా చెప్పట్లేదని చెప్పటం, వేతన ఒప్పందం జరుగుతుందా లేదా అనేది అర్థం కాని పరిస్థితి అన్నారు. కార్యవర్గాన్ని గాలికి వదిలేసి చర్చలు ఎవరు జరుపుతున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా 13వ వేతన ఒప్పందాన్ని ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం 13 వేతన ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవటానికి వారి అసమర్ధకు నిదర్శనమన్నారు. 14వ వేతన ఒప్పందం చర్చల సారాంశాన్ని తెలియజేయకపోవడానికి నిరసనగా ఐటిసి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గుర్తింపు సంఘానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా భారీ నినాదాలతో నిరసన తెలియజేశారు. అదేవిధంగా రాసుకున్న ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, అవన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నూతన క్వార్టర్స్ నిర్మాణం, కాంట్రాక్ట్ కార్మికులకు స్కిల్ మాట్రిక్స్ ఇలా పెండింగ్ సమస్యలు చాలా ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మొత్తం 30 అంశాలపై నినాదాలు చేస్తూ అధిక సంఖ్యలో కార్మికులు, కార్మిక నాయకులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు 24 గంటల వైద్య సేవలు

## ప్రైవేట్ డాక్టర్లతో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు సమావేశం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 26 (జనం సాక్షి):** పురపాలక కేంద్రంలో ప్రైవేట్ ప్రాథమిక చికిత్స కేంద్రాలు నిర్వహిస్తున్న ఆర్ఎంపీ వైద్యులను, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల వారు విజయం సాధించిన సందర్భంగా, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో, చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు 24 గంటలపాటు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా ప్రైవేట్ డాక్టర్లు సహకరించాలని కోరారు. ముఖ్యంగా గుండెపోటు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ చికిత్స అందించి, అవసరమైతే ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం రాత్రి 10 గంటల వరకు మాత్రమే వైద్యులు అందుబాటులో ఉండటంతో, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన వైద్యులు, ఇకపై 24 గంటల సేవలు అందించేందుకు అంగీకరించారు. 24 గంటలు అందుబాటులో ఉండే వైద్యుల వివరాలు : లక్ష్మి హాస్పిటల్, డా. సీత భాస్కర్ 9848732184,, ఆదిత్య హాస్పిటల్, డా. వనం మన్మోహన్ 9948261147,రమా క్లినిక్ డా. పోట్ట బత్తిని విట్టల్ 7386690234, నిర్మల మెడికల్ హాల్, రుద్ర ధనంజయ 9912359501, కాంచన హాస్పిటల్, డా. ఎ.ఎస్. నాయుడు 8919091008,నిఖిల్ మెడికల్ హాల్, డా. రుద్ర బాలరాజు 9848020362,బాలాజీ హాస్పిటల్, డా. పి. అనిత 9948150255 పట్టణ ప్రజలకు ఎప్పటికప్పుడు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, వైద్యులు తెలిపారు.



# సెప్టెంబర్‌కు ముక్త్యాల బ్రాంచి కెనాల్ పూర్తి ?

○45 వేల ఎకరాలకు సాగునీరు

○మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచి కెనాల్ ఎత్తిపోతల పథకం పనులపై సమీక్ష

○23 గ్రామాలకు సాగునీరు: మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**చింతలపాలెం(జనంసాక్షి)**
చింతలలపాలెం మండలం,వెళ్ళటూరు వద్ద 1642 కోట్ల రూపాయల వ్యయంతో 45 వేల ఎకరాలకు సాగునీరు అందించే మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచి కెనాల్ ఎత్తిపోతల పథకం పనులను గురువారం రాష్ట్ర ఆహార పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. అనంతరం ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా మూడు మండలాల్లోని 23 గ్రామాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు.మఠంపల్లి మండలంలోని 9 గ్రామాలు,చింతలపాలెం మండలంలో 5 గ్రామాలు,మేళ్లచెరువు మండలంలోని 9 గ్రామాలు ఈ పథకం పరిధిలోకి వస్తాయని వివరించారు.16 మెగావాట్ల సామర్థ్యంతో నాలుగు పంపు సెట్ల ద్వారా 160 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తి సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రాజెక్టు నిర్మాణానికి 198 ఎకరాల భూసేకరణ చేపట్టి రైతులకు 53 కోట్ల రూపాయల పరిహారం చెల్లించినట్లు తెలిపారు.వచ్చే సెప్టెంబర్ నాటికి పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల ఎస్సీ నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి,చిలకల శ్రీనివాసరెడ్డి, మోర్తాల సీతారెడ్డి,తోట అంజయ్య, లకావత్ సైదులు, జెట్టి నాగిరెడ్డి,కాంట్రాక్టర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా దుర్వినియోగానికి చెక్

**మండల స్థాయిలో మండల స్థాయిలో పంపిణీ చేయాలని**

**వ్యవసాయ శాఖ మంత్రికి ఎంపీ రఘువీర్ విజ్ఞప్తి..**

**స్పందించిన మంత్రి తుమ్మల**

**జనంసాక్షి మిర్యాలగూడ (ఫిబ్రవరి 27 ):**
రాష్ట్రంలో యూరియా దుర్వినియోగాన్ని అరికట్టాలని, మండలాల వారీగా యూరియా పంపిణీ చేయాలని నల్గొండ లోక్‌సభ సభ్యులు శ్రీ కుందూరు రఘువీర్ గురువారం రోజు వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్ మరియు గిడ్డంగుల శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ని కలసి యూరియా దుర్వినియోగంపై చర్చించారు. అసెంబ్లీ వారీగా పంపిణీ వల్ల పర్యవేక్షణ లోపించి మధ్యవర్తులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని వివరించి, మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సూచించారు.

స్పందించిన మంత్రి తుమ్మల వెంటనే మండల స్థాయిలో పంపిణీ అమలు చేయాలని అధికారులను ఆదేశించారని సాఫ్ట్‌వేర్, యాప్‌లో మార్పులు చేయాలని సూచించి, జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని సూచించారని . యాప్‌ను దుర్వినియోగం చేసే మధ్యవర్తులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారని ఎంపీ రఘువీర్ తెలిపారు .స్మార్ట్‌ఫోన్ లేని రైతులు తమ అవసరాల నమోదు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని, దీంతో అర్హులైన రైతులకు పారదర్శకంగా ఎరువులు అందనున్నాయని ఎంపీ అన్నారు. సమస్యను మంత్రిగారు దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి రైతుల సమస్యను తీర్చడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినటువంటి మంత్రిగారికి ఎంపీ రఘువీర్ ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం



**సూర్యాపేట (జనంసాక్షి):**
తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేషులు అన్నారు. గురువారం ఆ కళాశాలలో టాటా క్యాపిటల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేస్మెంట్ డ్రైవ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమాన్ని హెచ్ఆర్ స్టేట్ మేనేజర్ ఎం.మాలతి, విఘ్నేశ్వరన్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో జాబ్ మేళా నిర్వహించి విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న 78 మంది విద్యార్థులు పాల్గొనగా 33 మంది సెలెక్ట్ అయ్యారని అన్నారు. ఏఐ టెక్నాలజీతో విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవచ్చని, విద్య బోధనలో, కృత్రిమ మేధా సహకారం తీసుకోవడంతో, అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. అధ్యాపకులకు సైతం సహాయ వ్యవస్థగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రీజనల్ స్టేట్ మేనేజర్ వి.శ్రీనివాసరావు ఏరియా సేల్స్ మేనేజర్ జి.ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



## మెప్మా ఆధ్వర్యంలో టౌన్ స్థాయి సమాఖ్య సమావేశం

**వీధి వ్యాపారులకు స్వనిధి రుణాలు నైపుణ్యాభివృద్ధి శిక్షణలకు ప్రాధాన్యం**

**హాలియా, ఫిబ్రవరి 26 జనంసాక్షి :**
హాలియా పురపాలక సంఘ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో టౌన్ స్థాయి సమాఖ్య సమావేశం గురువారం నిర్వహించారు. పట్టణంలోని స్వయం సహాయక సంఘాల బలోపేతం, వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా సమావేశం జరిగింది.పీఎం సావ్ నిధి పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రుణాలు అందేలా చర్యలు చేపట్టాలని చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ గౌని రాజా రమేష్ యాదవ్ సూచించారు. చిన్న వ్యాపారుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసం మాట్లాడుతూ, ఇప్పటికే రుణాలు పొందిన వారు సకాలంలో చెల్లింపులు చేస్తే తదుపరి దశల్లో అధిక మొత్తంలో రుణాలు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచి మరింత మంది లబ్ధిదారులను చేర్చాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులను గుర్తించి వారికి అనుకూల రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని అధికారులను ఆదేశించారు. పట్టణ పేదల ఆర్థిక స్వావలంబనకు మెప్మా కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో డి.ఎం.సి శివాజీ, టి.ఎం.సి పద్మ, రిసోర్స్ పర్సన్స్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే... గురువులై..!

**బచ్చన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం**

**పాఠశాలలో సందడి చేసిన విద్యార్థులు**

**విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ**

**ఉత్తములుగా తీర్చిదిద్దడమే పాఠశాల ముఖ్య ఉద్దేశం**

**లక్ష్య సాధనతోనే విద్యార్థులకు సమాజంలో గౌరవం**



**దేవరకొండ,ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**
దేవరకొండ పట్టణంలోని బచ్చన్ ఆక్స్ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయు లుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వేషధారణలలో విధులు నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు గుద్దేటి జంగయ్య బహు మతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులకు పాఠ్యాంశాలను బట్టి పట్టించడం కాకుండా,సామాజిక బాధ్యతలను నేర్పించాలని తమ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా గా అర్చిత, ప్రైమ్ మినిస్టర్ గా సాయి అక్షర, విద్యాశాఖ సెంట్రల్ మినిస్టర్ గా అమూల్య, సెంట్రల్ హోమ్ మినిస్టర్ గా సంజీవ, సెంట్రల్ హెల్త్ మినిస్టర్ గా సహస్ర, చీఫ్ మినిస్టర్ గా ఆయేషా, గవర్నర్గా జూనేరా, హెల్త్ మినిస్టర్ గా లాస్య, విద్యాశాఖ మంత్రిగా అనామిక, హోం శాఖ మంత్రిగా సాహితీ చందన, కలెక్టర్గా సయ్యద్ జూబియా, డిఈ ఓ గా మొహమ్మద్ జూబియా, ఎమ్మెల్యేగా షణ్ముఖ ప్రియా, ఎం ఈ ఓ గా శ్రీకర్ రెడ్డి, ఆర్డీవో గా రిత్విక్, ఐటి మినిస్టర్ గా శరణ్య, అకాడమిక్ డైరెక్టర్గా జు వేరియా ఇరం ఇంకా మరెన్నో హోదాలలో విద్యార్థులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం:ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ ఫిబ్రవరి 27 (జనంసాక్షి,):**
పేదవారి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాడు వేములపల్లి మండలం తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో సూరేపల్లి జ్యోతి శ్రీను లు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద వాడి సొంతింటి కలను నిజం చేసేలాగా, ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతికేలా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో వేస్తున్నటువంటి సిసి రోడ్డును ప్రారంభించడం జరిగింది. గ్రామంలో గ్రామ స్వరాజ్య సంస్థ వారి ఆధ్వర్యంలో 50% సబ్సిడీతో మహిళలకు ఇతర కుట్టు మిషన్ లు అందించి కుట్టు మిషన్ నేర్పించేటువంటి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి గూడెం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 24వ వార్డులో విద్యుత్ సమస్యలకు మోక్షం

## ప్రజాప్రతినిధులు వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటన

**హుజూర్ నగర్, (జనంసాక్షి):** హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో ఏళ్ల నాటి విద్యుత్ సమస్యలకు మోక్షం లభించనుంది. కొత్తగా బైపాస్ రోడ్డు ఏర్పాటు కావడంతో పాటు వార్డు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, గతంలో ఏర్పాటు చేసిన పాత ట్రాన్స్‌ఫార్మర్లు, ఎల్‌టి లైన్ల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. గురువారం విద్యుత్ శాఖ ఎస్ సీ శ్రీనివాస్, ఏఈ రాంప్రసాద్ లతో కలిసి మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, 24వ వార్డు కౌన్సిలర్ యడ్ల విజయ్ కుమార్, 19 వ వార్డు కౌన్సిలర్ వల్లభదాస్ కృష్ణ తదితరులు వార్డులో పర్యటించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ లైన్ల మార్పు, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచడంపై చర్చించారు. చైర్మన్ విన్నపానికి సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు, తక్షణమే సమస్య



పరిష్కారానికి రూ. 2 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు వార్డులో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఏయే లైన్లు మార్చాలి, ఎక్కడ కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమో గుర్తించారు. సమస్యను విన్నవించగానే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన విద్యుత్ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న వార్డు ప్రజలు..!**

చాలా కాలంగా వేధిస్తున్న లో-వోల్టేజ్, విద్యుత్ అంతరాయాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుండటంతో 24వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చైర్మన్, కౌన్సిలర్ల చొరవను వారు కొనియాడుతున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ జిల్లా ఎస్సీ శ్రీనివాస్, ఎఈ రాంప్రసాద్, అధికారులు, సిబ్బంది చంద్ర మౌళి, బ్రహ్మ రెడ్డి, నాగరాజు, గురవయ్య, జగదీష్ , బాబు నాయక్, గోపీచంద్, వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు 24 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకూరిలాలు వేముల శ్రీనివాస్ భూక్య నాగరాజు గుంజ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సన్మానం**

నేరేడుచర్ల,(జనంసాక్షి) :

నేరేడుచర్ల ఉమ్మడి మండల పరిధిలోని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా గురువారం మున్సిపల్ కార్యాలయం నూతనంగా ఎన్నికైన నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్ రెడ్డి , వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి కౌన్సిలర్ల ఇంజమూరి శ్రీకాంత్, అబ్దుల్ కలీం అహ్మద్ పుష్పగుచ్ఛం తో శాలువాలతో ఘనంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కు సన్మానం చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారులు మాజీ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొణతం లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానం చేయటం జరిగింది . ఈ కార్యక్రమంలో పంగ శ్రీను, గోపగాని మారయ్య గౌడ్ , తెలంగాణ ఉద్యమకారులు కట్ట వెంకటరెడ్డి,లావుడియా శ్రీను నాయక్, బాండవత్ రామారావు నాయక్, నందిపాటి హిందూజా, జింకల భాస్కర్, కాలం సైదులు, నాగయ్య , , చిలక బాబు , హరిబాబు, ఆరే సైదులు , జక్కన్న , గోవిందు, రాములు, సీతారాములు , భరత్ , జయకృష్ణ , నాగరాజు, యలమంద, సుబ్బారెడ్డి, పొలకట్ల శీను, మలిదశ తెలంగాణ ఉద్యమ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎస్సై, వీరన్న

**మద్దిరాల ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించినట్లయితే రోడ్డుపై జరిగే ప్రమాదాలను అరికట్టవచ్చని మద్దిరాల ఎస్సై వీరన్న అన్నారు, బుధవారం మండల కేంద్రంలో అరైవ్‌బిఅలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు, జాతీయ రహదారిపై వాహనదారులకు స్థానిక ప్రజలకు రోడ్డు నియమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముందస్తు జాగ్రత్తలు పాటించడం వల్లనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని తెలిపారు. రోడ్డు ప్రయాణ సమయంలో ప్రమాదాలు సంబంధించి ఏ ఒక్కరు కూడా మరణించవద్దని లక్ష్యంతో ప్రతిరోజు మండల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో చేస్తున్నామని అన్నారు. ప్రజలు పోలీసులతో భాగస్వామ్యమై రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపకూడదు మద్యం సేవించి వాహనాలు నడపకూడదు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని అన్నారు, పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా ఇ.ఎల్.వి భాస్కర్ ఫౌండేషన్

## మృతిచెందిన కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**చౌటుప్పల్ ఫిబ్రవరి 26(జనంసాక్షి)**



పట్టణ కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీలో ఇటీవల మృతి చెందిన ఐతరాజు నాగరాజు కుటుంబానికి ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇరుగదిండ్ల భాస్కర్ సహకారంతో 18 వ వార్డు కౌన్సిలర్ బుడ్డ సురేష్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది.ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ముందుకు వచ్చి నాగరాజు కుటుంబానికి భాస్కర్ సహకారాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కాసోజు కనకాచారి, బిజెపి మున్సిపల్ ఉపాధ్యక్షులు వంగాల రమాకాంత్ గౌడ్, పస్తం వెంకటేశం, కంచర్ల వెంకట్ రెడ్డి, కాసోజు గోపి, కాసోజు మహాలింగం, బాతరాజు సైదులు, జోర్క నగేష్, ముత్యాల జ్యోతి తదితరులు పాల్గొనడం జరిగినది.

# ప్రకృతి రక్షణతోనే మానవ ప్రగతి - రాజ్యాంగ పరిరక్షణ మన బాధ్యత

## ప్రజాకవి జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాప అధ్యక్షులు రమేష్ పిలుపు

**భువనగిరి, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

వైజ్ఞానిక దృక్పథంతోనే మానవ ప్రగతి సాధ్యమని ప్రముఖ ప్రజాకవి డాక్టర్ జయరాజు, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ తెలియజేసినారు. గురువారం ప్రకృతి రక్షించుకుందాం అనే నినాదంతో విజ్ఞాన దర్శిని, నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రకృతి విజ్ఞాన యాత్ర భువనగిరి జిల్లా కేంద్రానికి రాగానే వివిధ ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, అభ్యుదయవాదులు, రచయితలు, అంబేద్కర్ వాదులు, ప్రకృతి ప్రేమికులు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వారి యొక్క విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి జయరాజు, రమేష్ మాట్లాడుతూ సమాజ మనుగడలో ప్రకృతి కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

రోజురోజుకు ప్రకృతి మొత్తం కూడా ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మానవుని యొక్క అభివృద్ధిలో కీలకపాత్ర సైన్స్ పోషిస్తుందని తెలియజేశారు. యువతి యువకులు శాస్త్రీయ పరమైన దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. ప్రకృతిని కాపాడుకొని వైజ్ఞానిక దృక్పథం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మానవునికి స్వేచ్ఛగా జీవించే హక్కు, భూమి, పకృతి , సంపదకు ఉండే హక్కును రాజ్యాంగాన్ని



కల్పించిందని అన్నారు. ఈరోజు పాలకులు ప్రజలను మభ్య పెట్టడానికి మూఢత్వాలను ముందుకు తెస్తున్నారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముక్కెర్ల యాదయ్య అధ్యక్షత వహించగా వివిధ ప్రజా సంఘాల నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె సుదర్శన్, సామ మల్లారెడ్డి, శ్రీనివాస చారి, జిట్ట భాస్కర్ రెడ్డి, కొడారి వెంకటేష్, భాస్కర్ నాయక్, రాజేష్ నాయక్, కొండమడుగు నరసింహ, మాటూరు బాలరాజు, దాసరి పాండు, మాయ కృష్ణ, లావుడియా రాజు, బొల్లు యాదగిరి, గడ్డం వెంకటేష్, ఈర్ల పల్లి ముత్యాలు, వనం ఉపేందర్, గంధమల్ల మాతయ్య, సిహెచ్. లక్ష్మి, కొండమడుగు నాగమణి, రాహుల్, బాలయ్య, మల్లేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాస్ టెక్నో స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం

జనంసాక్షి మిర్యాలగూడ: ఫిబ్రవరి 27 )

మిర్యాలగూడ పట్టణం సంతోష్ నగర్ లో గల అభ్యాస్ టెక్నో హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు విద్యాశాఖ మంత్రిగా రితీష్, విద్యా శాఖ సెక్రటరీగా సింధు, ఆర్చేడిగా మణి ప్రియ, కలెక్టర్ గా రోషన్ కృష్ణ, సబ్ కలెక్టర్ గా సాక్షిత రెడ్డి,డిఈ ఓ గా ప్రసన్నకుమార్, ఎంఈఓ గా గీతిక ప్రధానోపాధ్యాయులుగా యు వేదశ్రీలు వ్యవహరించడం జరిగింది. ఈ స్వపరిపాలన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్ సంస్థల చైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి, కరస్పాండెంట్ పుష్పలత, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

